క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



వాజేడు: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో భద్రాచలంలో వాజేడు జెడ్పీటీసీ తల్లడి పుష్పలత, ఎంపీపీ శ్యామల శారద కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువాలను కప్పి మంత్రి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు పూసూరుకు చెందిన కొందరు యువకులు కాంగ్రెస్‌లో చేరారు.

ఇసుకక్వారీ యజమానులకు నోటీసులు



మంగపేట: మండలంలోని మంగపేట, చుంచుపల్లి, రాజుపేట తదితర గ్రామాల్లోని ఇసుకక్వారీ యజమానులకు క్వారీలకు వచ్చి వెళ్లే లారీలను రోడ్లపై నిలిపి ట్రాఫిక్ అంతరాయం కలిగించవద్దని హెచ్చరిస్తూ గురువారం నోటీసులు జారి చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. లోడింగ్ కోసం వచ్చే లారీలతో పాటు ఇసుకలోడుతో వెళ్లే లారీలు రోడ్లపై నిలిపి నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

బీరన్న కల్యాణానికి విరాళం



ములుగు: జిల్లాకేంద్రంలో నిర్వహించనున్న బీరన్న కల్యాణ మహోత్సవానికి ఉత్సవ కమిటీ సభ్యులకు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌కుమార్ గురువారం రూ.10,016లను విరాళంగా అందజేశారు. ఆలయ విశిష్టతను తెలుసుకొని బీరన్నకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. యాదవులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని అన్నారు. బీరన్న ఆలయ నిర్మాణానికి అన్ని విధాలుగా సహకరిస్తానని అన్నారు. ఆయన వెంట యాదవ కులపెద్దలు ఉన్నారు.

వసతులు కల్పించాలి



వాజేడు: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద వసతులను కల్పించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, బీఎల్‌ఓలకు అధికారులు సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ విజయ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, డీటీ రాహుల్ చంద్రవర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తాగు నీరు, టెంట్, పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లను చూడాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లను చేయాలన్నారు.

క్యూఆర్ కోడ్‌తో ఓపీ సేవలు

చిట్యాల: మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో క్యూఆర్ కోడ్‌తో ఓపీ సేవలు పొందవచ్చని సూపరింటెండెంట్ డాక్టర్ జీడి తిరుపతి అన్నారు. గురువారం ఆస్పత్రిలో క్యూఆర్ కోడ్‌తో ఓపీ సేవల రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో గతంలో వరుసలో నిలబడి ఓపీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదని రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు కంప్యూటర్‌లో వివరాలను నమోదు చేసుకుని ఓపీ స్లిప్ ఇవ్వడానికి కొంత సమయం పట్టేదని అన్నారు. కానీ అలా కాకుండా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన క్యూఆర్‌కోడ్ వద్ద సెల్‌ఫోన్‌తో స్కాన్ చేసిన తరువాత రిజిస్ట్రేషన్‌లో టోకెన్ సంఖ్య వస్తుందని దిన్ని రిజిస్ట్రేషన్ కౌంటర్‌లో చెప్పితే వెంటనే ఓపీ స్లిప్ అందజేస్తారని తెలిపారు. హెడ్ సిస్టర్ విజయకుమారి, జూనియర్ అసిస్టెంట్ రమేష్ ఉన్నారు.

మొక్కజొన్న కంకులు దగ్ధం

టేకుమట్ల: ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో మొక్కజొన్న కంకులు దగ్ధమైన సంఘటన మండలంలోని ఆశిరెడ్డిపల్లిలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. బాధిత రైతు జక్కుల మధునయ్య కథనం ప్రకారం ఆశిరెడ్డిపల్లి శివారులో ఎకరం భూమిలో మొక్కజొన్న పంట సాగు చేయగా ఇటీవలే మొక్కజొన్న పంటను కోసి అక్కడే కంకులు వేసినట్లు తెలిపారు. కాగా, పక్క చేనులో రైతులు చెత్తను కాల్చే క్రమంలో గాలికి మంటలు విస్తరించి మొక్కజొన్న కంకులు మొత్తం దగ్ధమైనట్లు తెలిపారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు చేరుకునే లోపే పంట పూర్తిగా కాలిపోయినట్లు వెల్లడించారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట దగ్ధం కావడంతో తీవ్ర నష్టవాటిల్లినట్లు ఆందోళన వ్యక్తం చేశారు.

విరివిగా మొక్కల పెంపకం



నర్సరీలో పెంచుతున్న నీడనిచ్చే మొక్కలు



పెంచుతున్న పూల మొక్కలు

- అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సరీ ఏర్పాటు
- వర్షాకాలంలో నాటేందుకు సిద్ధం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని అటవీశాఖకు చెందిన సెంట్రల్ నర్సరీలో విరి విరిగా నీడను, పండ్ల మొక్కలను పెంచుతున్నారు. రాబోయే వర్షకాలంలో అటవీ ప్రాంతాల్లో, ఇళ్లలో పెంచేందుకు కావాల్సిన మొక్కలను పెంచుతున్నట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. రోడ్డు వెంట నీడనిచ్చేవి, ఇళ్లలో పండ్ల మొక్కలను పెంచడానికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మొక్కలను నర్సరీలో నాటారు. ప్రత్యేకించి మట్టిని బ్యాగుల్లో నింపి కావాల్సిన ఎరువును కూడా వేశారు. ఉపాధిహామీ కూలీలతో అటవీశాఖ ఆధ్వర్యంలో ఈ పనులు కొనసాగుతున్నాయి. వేసవి కాలం ముగియగానే వర్షాకాలం మొదటి వారంలోనే ఈ మొక్కలను చుట్టూ గ్రామాల్లోని అటవీ ప్రాంతాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలకు కూడా తరలించనున్నారు. మూడు నెలల కాలంలో సుమారు మూడు ఫీట్ల ఎత్తువరకు దీనిని పెంచి అప్పగించనున్నారు. కానుగ, నేరేడు, రావి, మర్రి, మారేడు, తంగేడు, రేల, సీతాఫలం, వెలగ తదితర మొక్కలను పెంచుతున్నారు. మొక్కలను రక్షించేందుకు ప్రత్యేక ట్రీగార్డులను అందించనున్నారు.

దళిత, బహుజనుల అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న అరుణ్‌కుమార్

ఎస్ఎస్ తాడ్వాయి: లోక్‌సభ ఎన్నికల్లో సింహం గుర్తుకు ఓటు వేసి ఎంపీగా గెలిపిస్తే దళిత, బహుజనుల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ అభ్యర్థి డాక్టర్ మైపతి అరుణ్‌కుమార్ కోరారు. గురువారం మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని అమ్మవార్ల సన్నిధి నుంచి గోదావరి పరివాహక ఆత్మ గౌరవ యాత్రను అయన ప్రారంభించి మాట్లాడారు. లంబాడీలు ఆదివాసీల రిజర్వేషన్లు సంపూర్ణంగా దోచుకుంటున్నారని, విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో ఆదివాసీలకు రిజర్వేషన్లు దక్కడం లేదన్నారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్నెబెల్లి గణేష్, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు పవన్, తుడుందెబ్బ కళా సమితి సభ్యులు మధు, గణేష్, పూజారులు సిద్దబోయిన అరుణ్, సిద్దబోయిన భోజరావు, తదితరులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

చిట్యాల: మండలంలోని జూకల్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జూకల్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో అసంపెల్లి అనిల్, కావాటి సుమన్, కొమ్ము కృష్ణ, బండారి మహేష్‌లను పట్టుకుని వారి వద్ద రూ.4500, 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు. పోలీస్ సిబ్బంది సిద్దార్థ, నవీన్, అస్లాం, లింగన్న తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని పలు బూత్‌ల్లో మహబూబాద్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారాన్ని చేపట్టారు. గురువారం మండల కేంద్రంలోని బూత్‌లలో నమూనా ఈవీఎంలతో కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాళ్ల రామకృష్ణ, బాసాని శేఖర్, బాబా, కుమార్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ



ఎస్ఎస్ తాడ్వాయి: ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చల్వాయిలో ఉపాధి కూలీలను ఓట్లు అడుగుతున్న కృష్ణమూర్తి

ఎస్ఎస్ తాడ్వాయి: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. మండలంలోని లింగాల, బంధాల గ్రామ పంచాయతీల పరిధిలోని ఒడ్డుగూడెం, కొడిశెల, లింగాల, కోటిలింగాల, గొల్లపల్లి, అల్లిగూడెం, కోశాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించి ప్రజలను హస్తం గుర్తుకు ఓటు వేసి ఎంపీగా బలరాంనాయక్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. మంత్రి సీతక్క ఆధ్వర్యంలో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. బలరాంనాయక్‌కు ఓటు వేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడారం జాతర చైర్మన్ ఆరెం లచ్చు పటేల్, మండల ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ ముజాఫర్ హుసేన్, మాజీ సర్పంచ్ ఊకె మౌనిక, నాయకులు మంకిడి నరసింహస్వామి, యాప మోహన్‌రావు, పోతరాజు, ప్రశాంత్, గుమ్మడి ముత్తయ్య, రామస్వామి, రామారావు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని చల్వాయిలో సీనియర్ నాయకులు పైడాకుల కృష్ణమూర్తి గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చూడాలని అందుకు ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి పోరిక బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధిహామీ కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మిఅనిల్ యాదవ్, చాపల ఉమాదేవి నరేందర్, పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్, వేల్పుగొండ పూర్ణ చందర్, పోశాల రాజు కుమార్, సాంబలక్ష్మి, లుకాస్, కాసర్ల రాంబాబు, పెద్దపురం మొగిళి, కందాల వెంకన్న, నరాల సమ్మిరెడ్డి, సామ శ్రీను, జక్కి వికాస్ రాజ్, చుక్క కొముర‌య్య, చిక్కుల వెంకటేష్, మనీ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంట పొలాల పరిశీలన



నేలవాలిన వరిని పరిశీలిస్తున్న అధికారులు

మంగపేట: మండలంలోని కోమటిపల్లిలో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి నేలవాలిన వరి పంట పొలాలను ఏఓ చేరాలు గురువారం పరిశీలించారు. గ్రామంలో ఎన్ని ఎకరాల్లో, ఎంతమేరకు పంట నష్టం జరిగిందనే విషయంపై ఏఈఓలు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నివేదిక తయారు చేసి ప్రభుత్వాని పంపించనున్నట్లు ఏఓ తెలిపారు. ఆయన వెంట ఏఈఓ ఆక మహేష్, గాయిత్ర, భావన, మౌనిక, బాధిత రైతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీ సెక్షన్ ఆపరేషన్లు తగ్గించాలి

భూపాలపల్లి అర్బన్: ప్రైవేట్ ఆస్పత్రుల్లో సీ సెక్షన్లు తగ్గించాలని, సాధారణ కాన్పులు జరిపించాలని ప్రతీ నెల సీ సెక్షన్ ఆడిట్ రిపోర్ట్స్ అందచేయాలని జిల్లా వైద్యాధికారి మధుసూదన్ తెలిపారు. జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో అన్ని ప్రైవేట్ ఆస్పత్రుల యజమాన్యం, డాటా ఎంట్రీ ఆపరేటర్లతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ.. ఎంటీపీ, గర్భసంచి తొలగించిన వారి వివరాలను ప్రతీ నెల ఆఫీసులో ఇవ్వాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని, ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతులు లేకుండా ఆస్పత్రులు, క్లినిక్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ హాస్పిటల్‌లో ఫైర్, పొల్యూషన్, బయో మెడికల్ వేస్టేజ్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో పిఓ ఎంసీహెచ్ డాక్టర్ శ్రీదేవి, పిఓ డాక్టర్ ఉమాదేవి, మాస్ మీడియా అధికారి కే శ్రీదేవి, ప్రైవేట్ ఆసుపత్రుల యజమాన్యం, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



ఆస్పత్రుల యాజమాన్యాలతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ మధుసూదన్

కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

గోవిందరావుపేట: మండల పరిధిలోని పస్రా గ్రామంలో గురువారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ టీపీజేఏసీ కరపత్రాన్ని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కన్వీనర్ ముంజాల భిక్షపతి గౌడ్ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లంబాడ హక్కుల పోరాట సమితి నంగార భేరి రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ సింగ్ హాజరై మాట్లాడుతూ.. స్వేచ్ఛ ప్రజాస్వామ్యం సమానత్వం మతసామరస్యం కోసం కృషి చేద్దామని అన్నారు. పది సంవత్సరాలుగా మోదీ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్న బీజేపీని ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వరూప, రమేష్, సతీష్, సాంబయ్య, మంజుల, స్వప్న తదతరులు పాల్గొన్నారు.

గొందిగూడేన్ని సందర్శించిన అధికారులు



గ్రామంలో అడుగంటిన బావిని పరిశీలిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

మంగపేట: తాగునీటి సమస్యతో అల్లాడుతున్న ఆదివాసీ గిరిజన గూడమైన గొందిగూడేన్ని ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్‌భగీరథ వాటర్ గ్రిడ్, క్యూసీ అధికారులు గురువారం సందర్శించారు. మండలంలోని నర్సింహాసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గొందిగూడెంలో నెలకొన్న తాగునీటి సమస్యపై 'గొందిగూడెం..గొంతెండుతొంది' అనే కథనంతో 'సాక్షి'లో గురువారం ప్రచురితమైంది. దీంతో ఆర్‌డబ్ల్యూస్ ఎస్‌ఈ కె.మల్లేష్, ఈఈ సీహెచ్.సుభాష్, డీఈ ఎం.వెంకటసతీష్, ఏఈ యాకయ్య మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ డీఈ సంధ్యారాణి, ఏఈ రాంచరణ్, క్యూసీ డీఈ శ్రావణ్‌కుమార్, ఏఈ కృష్ణకుమార్ గ్రామాన్ని సంద్శించి గ్రామస్తులతో మాట్లాడారు. తాగనీటి సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా గ్రామానికి సమీపంలోని నర్సింహాసాగర్‌కు చెందిన ఓ రైతుకు చెందిన వ్యవసాయ బోరు బావిని అద్దెకు తీసుకుని నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కలెక్టర్‌తో మాట్లాడి బోరుబావి నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బోరు బావి నుంచి నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూస్ ఏఈ యాకన్న, పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అధికార యంత్రాగంతో తరలివచ్చి సమస్యను పరిష్కరించే విదంగా చొరచూపిన 'సాక్షి'కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

మాదిగల మద్దతు బీజేపీకే..

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

రేగొండ: ఎస్సీ వర్గీకరణ కోసం మద్దతు ఇచ్చే బీజేపీకి ఓటేసి గెలిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఓ ఫంక్షన్ హాలులో గురువారం ఏర్పాటుచేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇవ్వకుండా మాదిగలను మోసం చేసిందని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కూడా ఒక్క మంత్రి పదవి కూడా మాదిగలకు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు ఓటేస్తే మన బిడ్డల భవిష్యత్ ఆగమవుతుందని చెప్పారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ వర్గీకరణ అవుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, పరకాల ఇన్‌చార్జ్‌లు వేల్పుల సూరయ్య, అంబాల చంద్రమౌళి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

రేగొండ: మండంలలోని నారాయణపురం గ్రామానికి చెందిన కొత్తకొండ ఆకాంక్ష ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో 470కి 467 మార్కులతో స్టేట్ ర్యాంక్ మార్కులు సాధించింది. కాగా ఆమెను గురువారం బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్ శాలువతో సన్మానించారు. భవిష్యత్‌లో కూడా చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిగమించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ సామల పాపిరెడ్డి, జిల్లా నాయకులు హింగే మహేందర్, మాదాడి కరుణాకర్ నెడ్డి, మండల నాయకులు రమేష్, రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కాంగ్రెస్

మొగుళ్లపల్లి: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడగటం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పాత ఇస్సిపేట, చింతలపల్లి, వేములపల్లి, ఇస్సిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎక్కడ అమలు చేస్తున్నారో చెప్పాలని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. రైతులు, ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పదేళ్ల పాటు పని చేశామని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌ను ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జోరుక సదయ్య ఉన్నారు.



మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి

'గ్యారంటీ'ల అమలులో విఫలం

కాళేశ్వరం: ఐదు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అయిందని కాళేశ్వరం కార్నర్ మీటింగ్‌లో పెద్దపల్లి జెడ్పీచైర్మన్, బీఆర్‌ఎస్‌పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట మధు అన్నారు. గురువారం సాయంత్రం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్‌ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. ఒక్క గ్యారంటీ కూడా సక్రమంగా అమలు కాలేదన్నారు. ఈ ప్రాంతంలో రేవంత్ రెడ్డి పేరుతో ఇసుక లారీలు తిరుగుతున్నాయని ఆ లారీలను నిలుపడం లేదని ఆరోపించారు. కేసీఆర్ తొల్లి చేస్తేనే రైతులకు రైతు బంధు వేస్తున్నారన్నారు. సీఎం రైతు రుణమాఫీ మీద సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కడికిపోయిన ఒట్లు పెట్టుడు, మంథని ఎమ్మెల్యే అబద్దాలు చెప్తుతూ కాలం వెల్లదీస్తు ప్రజలను మోసం చేస్తున్నారనారు. ఎమ్మెల్యే, ఆయన సోదరుడు బీఆర్‌ఎస్‌పార్టీ నాయకులను రూ.లక్షలు పెట్టి కొనుగోలు చేస్తున్నారన్నారు. ఆయన వెంట కాళేశ్వరం మాజీ సర్పంచ్‌లు వెన్నపురెడ్డి వసంత మోహన్‌రెడ్డి, శ్రీపతి బాపు, నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు, ప్రకాశ్, గీతాబాయి, సుజాత, జ్యోతి, అలీం, బాపురావు, మహేష్, మనోహర్, ఒగేష్, రమేష్, తిరుపతిరెడ్డి, రామిరెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.



కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న పుట్ట మధు

వాహనాల తనిఖీ



వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై వెంకటాపురం(కె) సీఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు అందులోని బ్యాగులను, లగేజీని సోదాలు చేశారు. కొత్త వ్యక్తులు, అపరిచితులు, అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని వాహనదారులను తెలిపారు. పోలింగ్ దగ్గర పడుతుండటంతో నగదు తరలింపులపై ప్రత్యేక శ్రద్ధను కనబర్చారు.